క్లుప్తంగా

నేడు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం

వేముల : మండలంలోని 33 కేవీ వేముల విద్యుత్‌ లైన్‌ మరమ్మతుల కారణంగా విద్యుత్‌ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ దినేష్‌కుమార్‌ తెలిపారు. దీని వల్ల మండలంలోని వేల్పుల, రాచకుంటపల్లె, మబ్బుచింతలపల్లె, భూమయ్యగారిపల్లె సబ్‌స్టేషన్‌ పరిధిలో ఉన్న గ్రామాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. రైతులు, వినియోగ దారులు సహకరించాలన్నారు.

సుబ్బరాయుడు కుటుంబానికి అండగా ఉంటాం

పులివెందుల రూరల్‌ : పట్టణంలోని అంకాలమ్మ ఆలయం సమీపంలో ఉన్న వైఎస్సార్‌ సీపీ సీనియర్‌ కార్యకర్త అయిన జీపు సుబ్బరాయుడు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్‌ ఇన్‌చార్జ్‌ వైఎస్‌ మనోహర్‌రెడ్డి, మున్సిపల్‌ చైర్మన్‌ వరప్రసాదు, వైస్‌ చైర్మన్‌ హాఫీజ్‌లు తన నివాసానికి వెళ్లి సుబ్బరాయుడు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్నో ఏళ్లుగా వైఎస్‌ కుటుంబానికి విధేయుడుగా ఉన్న సుబ్బరాయుడు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

అంజన్న సన్నిధిలో జిల్లా విద్యాశాఖ అధికారి



గండిలో పూజలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి దంపతులు

చక్రాయపేట : గండి క్షేత్రంలో వెలసిన వీరాంజనేయస్వామిని శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రఘు, సాయిలు వారితో ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మండల ఉపాధ్యాయ సంఘ నేతలు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

పెద్దముడియం : మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తూ చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్లిన వెంకటరమణయ్యను మార్కెట్‌ యార్డు చైర్మన్‌ పి.వి.రమణారెడ్డి, ఎంపీపీ కె.కె.సుధ శుక్రవారం మండల పరిషత్‌ కార్యాలయంలో ఘనంగా సత్కరించి మండలానికి వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో లక్ష్మినరసింహ్మ, తహసీల్దార్‌ రవికుమార్‌, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శనగలో పంట కోత ప్రయోగం



పంట కోత ప్రయోగంలో పాల్గొన్న అధికారులు, రైతులు

పెద్దముడియం : మండలంలోని ఉలవపల్లె, గుండ్లకుంట గ్రామాలలోని శనగ పంటలో పంట కోత ప్రయోగాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి అరుణ తెలిపారు. ఆమె మాట్లాడుతూ 5 గీ5 మీటర్లలో పంట కోత ప్రయోగాన్ని నిర్వహించామన్నారు. పంట కోత ప్రయోగంలో ఉత్పత్తి, ఉత్పాదకత, అంచనాలతో పాటు పంటల బీమా ముదింపునకు కూడా ఈ దిగుబడి అంచనా ప్రయోగం కీలకమని ఆమె తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు, రైతు భరోసా కేంద్రం సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పారదర్శకంగా క్లెయిమ్‌ల పరిష్కారం

కడప సెవెన్‌రోడ్స్‌ : ఫోటో ఓటర్ల తుది జాబితా ప్రకటించిన తర్వాత వచ్చిన క్లెయిమ్‌లను విచారించి పారదర్శకంగా పరిష్కరిస్తామని ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్ట్రోరల్‌ రిజిస్ట్రేషన్‌ అధికారి కె. కౌసర్‌భాను ఒక ప్రకటనలో తెలిపారు. గతనెల 22న విడుదల చేసిన తుది జాబితా మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 2,46,726 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అందులో 1,19,678 మంది పురుషులు, 1,26,997 మంది మహిళలు, 51 మంది ఇతరులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని 267 పోలింగ్‌ స్టేషన్ల పరిధిలోగల ఓటర్ల సమాచారాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామన్నారు. తుది జాబితా ప్రచురణ తర్వాత అంటే గతనెల 30 నుంచి ఈనెల 5వ తేది వరకు క్లెయిమ్‌లు స్వీకరించామన్నారు. ఫారం–6లు 606, ఫారం–7 1432, ఫారం–8 1415 వెరసి 3453 క్లెయిమ్‌లు వచ్చాయని వివరించారు. ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్‌లో క్లెయిమ్స్‌ నమోదు చేస్తే విచారించి తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.

కడప అదనపు కమిషనర్‌గా రాకేష్‌ చంద్ర

కడప కార్పొరేషన్‌: కడప మున్సిపల్‌ కార్పొరేషన్‌ అదనపు కమిషనర్‌గా కూచిపూడి రాకేష్‌ చంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గత ఏడాది విడుదలైన గ్రూప్‌–1 ఫలితాల్లో మున్సిపల్‌ కమిషనర్‌గా ఎంపిక య్యారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి



పార్నపల్లెలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవి

లింగాల : ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే తిరిగి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పార్నపల్లె, వెలిదండ్ల గ్రామాలలోని సచివాలయాలను, ఆర్బీకే, వైఎస్సార్‌ విలేజ్‌ క్లినిక్‌లను వైఎస్‌ అభిషేక్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. పార్నపల్లెలో రూ.79.3 లక్షలతో, వెలిదండ్లలో రూ.79.3 లక్షలతో నిర్మించిన సచివాలయాలను ఆర్బీకే కేంద్రాలు, హెల్త్‌ క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం వెలిదండ్లలో రూ.54లక్షలతో బల్క్‌ మిల్క్‌ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. 5 ఎళ్లుగా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను కల్పించారన్నారు. ఈ పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వైఎస్‌ జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. అనంతరం వెలిదండ్ల గ్రామంలో ప్రజలు ఏర్పాటు చేసిన మహానేత వైఎస్‌ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈ సుధాకర్‌రెడ్డి, ఈఈ రాజశేఖర్‌, ఎంపీడీఓ తేజోష్న, సీఐ బాలమద్దిలేటి, ఎస్‌ఐ కృష్ణయ్య, జెడ్పీటీసీ ఎర్రావుల పుష్ప, ఎంపీపీ రమాదేవి, మండల కన్వీనర్‌ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌ రమేష్‌కుమార్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్‌ నాగేంద్రనాథ్‌రెడ్డి, కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి. జగన్‌మోహన్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, మల్లికార్జునరెడ్డి, బాబురెడ్డి సింగిల్‌ విండో అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, పుల్లానాయుడు, రాఘవయ్య, భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

వీరపునాయునిపల్లె : మండలంలోని ఉరుటూరు ఎస్సీ కాలనీలో రామాలయ నిర్మాణానికి కడప ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి రూ.1 లక్షా 50 వేలు విరాళం అందించినట్లు కమలాపురం మార్కెట్‌ యార్డ్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ గంగిరెడ్డి తెలిపారు. పది రోజుల క్రితం సచివాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎంపీని ఎస్సీ కాలనీ వాసులు ఆలయానికి విరాళం ఇవ్వాలని కోరారు.

ప్రజల మంచి కోరేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే



పథకాలను ప్రజలకు వివరిస్తున్న మున్సిపల్‌ ఇన్‌చార్జి వైఎస్‌ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్‌ : ప్రజల మంచి కోరే ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని మళ్లీ వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని మున్సిపల్‌ ఇన్‌చార్జి వైఎస్‌ మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దరంగాపురం సచివాలయ పరిధిలోని జయమ్మకాలనీ ప్రాంతాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంత లబ్ధి పొందారో వివరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మేలుకోరి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వాటిని వందశాతం నెరవేర్చిన ఒకే ఒక్కడు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అందు కోసం ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటుతో వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జేసీఎస్‌ ఇన్‌చార్జి పార్నపల్లె కిషోర్‌, చంద్రమౌళి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు కేరాఫ్‌ ఆంధ్రప్రదేశ్‌



ఎర్రగుడిపాడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు

కమలాపురం : సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్‌ కేరాఫ్‌గా మారిందని వైఎస్సార్‌ సీపీ, జేసీఎస్‌ మండల కన్వీనర్లు ఉత్తమారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వైస్‌ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుడిపాడు సచివాలయ పరిధిలోని ఎర్రగుడిపాడు, రాయునిపేట గ్రామాల్లో వారు నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం వారికి అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని పథకాలు ఏపీలో మాత్రమే అమలు అవుతున్నాయని, దీంతో సంక్షేమ పథకాలకు రాష్ట్రం కేరాఫ్‌గా మారిందన్నారు. ఈ పథకాలన్నీ తిరిగి అందాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి జగనన్నను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్‌ సీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, శివకుమార్‌రెడ్డి, దాసరి సురేష్‌, కొండారెడ్డి, రామిరెడ్డి, శివకృష్ణారెడ్డి, గఫార్‌ గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

పరీక్షలను పండుగలాగా స్వాగతించాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈజీ అనురాధ

పులివెందుల టౌన్‌ : పరీక్షలను పండుగలాగా సంతోషంగా స్వాగతించి ఆత్మ విశ్వాసంతో వ్రాయాలని జిల్లా విద్యాశాఖాధికారి మారెడ్డి అనురాధ తెలిపారు. శుక్రవారం పులివెందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రమనప్ప సత్రం, అహోబిలం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పరీక్షలపై ఎటువంటి భయాందోళనలను పెట్టుకోకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు సంసిద్ధం కావాలన్నారు. ఇప్పటినుంచి మంచి ప్రణాళికతో చదివితే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. అన్ని సబ్జెక్టులపైన పూర్తి అవగాహనతో ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా ఏర్పాటు చేసిన పరీక్షలంటే భయం ఎందుకు..విజయం నీదే అవగాహన కరపత్రాలు, ఆత్మహత్య రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేద్దాం రండి అనే ప్రతిజ్ఞ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, జేవీవీ నాయకులు, వైఎస్సార్‌ టీఎఫ్‌ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వే ఫుట్‌ ఓవర్‌ బ్రిడ్జి పనులకు టెండర్లు

ఎర్రగుంట్ల : పట్టణంలోని రైల్వే ఫుట్‌ ఓవర్‌ బ్రిడ్జి పొడగింపు పనులకు సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయని మున్సిపల్‌ చైర్మన్‌ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైల్వే వారు చుట్టు ప్రహరి కట్టడం వల్ల, బ్రిడ్జి ప్రహారీ లోపలే ఉండటంతో రైల్వేస్టేషన్‌ అవతల వైపు ఉండే రాణీవనం, ప్రకాశ్‌నగర్‌, జగనన్నకాలనీలో ఉండే వారు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమస్యను ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్‌ ఎం.సుధీర్‌రెడ్డిలకు తెలుపగా వారు స్పందించి రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి రైల్వే ఓవర్‌ బ్రిడ్జి పొడగింపు పనులకు టెండర్లను పిలిచారన్నారు. మార్చిలోగా ఈ పనులు పూర్తి అయ్యే అవకాశముందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ ఎరికల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మాడిశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



మొయిళ్లకాల్వలో ప్రచారం చేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి

పెండ్లిమర్రి : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జగరగాలంటే సీఎంగా జగనన్ననే ఉండాలని జెడ్పీ వైస్‌ చైర్మన్‌ బాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలంటే సీఎం జగన్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలువు నిచ్చారు. కార్యక్రమంలో సింగల్‌ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, పాలతల చైర్మన్‌ నాగమల్లారెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, బ్రహ్మంరెడ్డి, ఖాదర్‌, శివ, గంగన్నలు పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధి ప్రదాత సీఎం వైఎస్‌ జగన్‌



ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్‌ రామాంజులరెడ్డి

చెన్నూరు : సంక్షేమ, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తూ ఆదరించాలని జెడ్పీటీసీ సభ్యుడు నరేన్‌ రామాంజులరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండల వ్యాప్తంగా వైఎస్సార్‌ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

చెన్నూరు టౌన్‌లోని రెడ్డివారివీధి, మట్టవారివీధి, చౌడమ్మ వీధి, పాత గాంధీ నగర్‌లలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కమలాపురం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిని మరోసారి దీవించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ జీఎన్‌ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్‌, ఎంపీపీ చీర్ల సురేష్‌ యాదవ్‌, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ముదిరెడ్డి రవిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, టౌన్‌ కన్వీనర్‌ శ్రీనివాసరాజు, ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, సర్పంచ్‌ కళ్యాణ్‌, సొసైటీ అధ్యక్షుడు శ్రీరామమూర్తి, వైఎస్సార్‌ సీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి సాయికుమార్‌రెడ్డి, నాయకులు సత్యరాజు, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, నిత్య పూజయ్య, అన్వర్‌బాషా, అబ్దుల్‌ రబ్‌, మునీర్‌ అహ్మద్‌, వారిస్‌, హస్రత్‌, సాదక్‌ అలీ, జుమన్‌, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం



సమస్యలను ఎమ్మెల్యేకు తెలుపుతున్న ప్రజలు

ఎర్రగుంట్ల : నిడుజివ్వి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్‌ ఎం.సుధీర్‌రెడ్డి పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలవల్ల ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయన్నారు. వలంటీర్‌ వ్యవస్థను, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి ఇంటి ముంగిటికే పథకాలు అందించే ఎర్పాటు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలి



సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న మహేంద్రారెడ్డి

వీరపునాయునిపల్లె : మండలంలోని ఉరుటూరులో శుక్రవారం ప్రతి గడపకు వెళ్లి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, భైరవ ట్రాన్స్‌పోర్ట్‌ అధినేత మహేంద్రారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి, మీకు మంచి జరిగిందంటేనే ఓటు వెయ్యండని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాడన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఏనాడైనా ఇలా చెప్పాడా అని ఆయన అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి అధికారం కొరకు ప్రాకులాడుతున్నాడే తప్ప ప్రజలకు మంచి చేస్తామన్న ఆలోచన చంద్రబాబుకు లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్‌ డైరెక్టర్‌ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, స్థానిక సర్పంచు లక్ష్మిదేవి, ఎంపీటీసీ లక్ష్మిరామాంజనమ్మ, నాయకులు గంగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, బీసీ నాయకుడు రంగనాయకులు, బాషా, మహమ్మద్‌, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్‌ మెడికల్‌ సెంటర్‌(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్‌ ఎస్‌.సౌజన్య సోరియాసిస్‌, తామర, గజ్జి, ఫంగస్‌ ఇన్‌ఫెక్షన్‌, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కోరుకుట, జుట్టు రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ, మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ న్యూరో సర్జన్‌ డాక్టర్‌ క్రాంతి కుమార్‌ మెదడు, వెన్నెముక, నరాలు, తిమ్మిర్లు, వంటి, ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. అలాగే కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్‌ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్‌ హరిత సరిగా నిద్ర లేకపోవడం, ముందులాగా పనిచేయలేకపోవడం, తలనొప్పి, ఆందోళనగా ఉండటం, టెన్షన్‌, దడ, చమటలు పట్టడం, భయంగా ఉండటం, ఆలోచనలు అదుపులో లేకపోవడం, మతి మరుపు, కుటుంబ కలహాలు, లైంగిక సమస్యలు తదితర సమస్యలకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్‌ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

చెరువుకాంపల్లెలో స్వచ్ఛ భారత్‌

చక్రాయపేట : మండలంలోని చెరువుకాంపల్లెలో శుక్రవారం ఇడుపులపాయలోని ట్రిపుల్‌ఐటీ (ఎన్‌ఎస్‌ఎస్‌ యూనిట్‌–3) విద్యార్థులచే స్వచ్ఛ భారత్‌ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి విశ్వనాథరెడ్డి ఆధ్వ ర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కుమార్లకాల్వ సర్పంచ్‌ శ్రీధర్‌రెడ్డి, ట్రిపుల్‌ ఐటీ డైరెక్టర్‌ ఏవీఎస్‌ఎస్‌ కుమారస్వామిగుప్తా, ఎన్‌ఎస్‌ఎస్‌ కోఆర్డినేటర్‌ మధుసూదన్‌లు ప్రారంభించారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రంలో మొదటి రోజు విద్యార్థులు గ్రామంలో తిరిగి ప్రజల సామాజిక ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం



వేముల : రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందిస్తున్న మండల ఇన్‌చార్జి సాంబశివారెడ్డి



సింహాద్రిపురం జగనన్న ఆరోగ్య సురక్ష పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

వేముల : అందరికీ ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని వైఎస్సార్‌ సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దజూటూరు సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్య చికిత్సలు అందుతాయన్నారు. ఈ శిబిరంలో 385 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. ఇంపీడీఓ విజయరాఘవరెడ్డి, సర్పంచులు రామలక్ష్మమ్మ, రామాంజనేయరెడ్డి, ఎంపీటీసీ శివాంజలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని పైడిపాలెం గ్రామంలో రెండో విడత జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శుక్రవారం ఎంపీడీఓ సల్మాన్‌రాజ్‌, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కాజా మొయిద్దీన్‌లు పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక వైద్యులతో గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. దాదాపు 361 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెడికల్‌ ఆఫీసర్‌ హుసేన్‌, సుకుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండల పరిధిలోని పి.బొమ్మేపల్లిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ జ్ఞాన సుందరమ్మ పరిశీలించి మాట్లాడారు. ఆరోగ్య శ్రీ కింద ప్రతి ఒక్కరూ రూ.25లక్షల వరకు వైద్య చేయించుకోవచ్చునని సూచించారు. అనంతరం గ్రామంలోని 367 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్‌ అధికారి తస్మియా తస్లీమ్‌, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు పంపిణీ

ఎర్రగుంట్ల : పేదలందరికీ సొంతింటికల సాకారంలో భాగంగా పట్టణంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు త్వరలో పంపిణీ చేయనున్నామని మున్సిపల్‌ చైర్మన్‌ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ, టిడ్కో, విద్యుత్‌ శాఖ అధికారులతో కలసి టిడ్కో ఇళ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. టిడ్కో ఇళ్లను టీడీపీ ప్రభుత్వం మధ్యలోనే ఆపి వేయడంతో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి వాటిని పూర్తి చేయించి పైసా ఖర్చు లేకుండా ఆ ఇళ్లను రిజిస్ట్రేషన్‌ చేయించి పేద ప్రజలకు పంపిణీ చేయడానికి సిద్ధం చేశారన్నారు. ఇప్పటికే ఇళ్లకు నంబర్లు వేశారని, విద్యుత్‌ కనెక్షన్‌లు, వీధిలైట్లు వేశారన్నారు. ఇంకా పెండింగ్‌ పనులు ఉంటే వాటిని అతిత్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ కమిషనర్‌ రామకకృష్ణ, టిడ్కో ప్రాజెక్టు అధికారి లీల కృష్ణప్రసాద్‌, డీఈ రత్నరాజు, ఎపీఎస్పీడీసీఎల్‌ డీఈ కిరణ్‌కుమార్‌, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఘంటసాల వర్ధంతి

కడప కల్చరల్‌ : కడప నగరానికి చెందిన శ్రీ రాగరంజని ఆర్కెస్ట్రా సంస్థ ఆధ్వర్యంలో గానగంధర్వుడు ఘంటసాల 50వ వర్ధంతిని ఈనెల 11వ తేదీ నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు అంజి, నరసింహాచార్యులు తెలిపారు.

నులిపురుగుల నివారణతో శారీరక దృఢత్వం



ఎర్రగుంట్లలో విద్యార్థులకు మందులు వేస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి



కమలాపురంలో విద్యార్థులకు మందులు వేస్తున్న డాక్టర్‌ జావీ ప్రసూన



పెండ్లిమర్రి : విద్యార్థినులకు మాత్రలు వేస్తున్న డాక్టర్‌ ఉమామహేశ్వర్‌కుమార్‌



జమ్మలమడుగులో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

ఎర్రగుంట్ల : శరీరంలో నులిపురుగులను లేకుండా చేస్తే శారీరక దృడత్వం కలుగుతుందని మున్సిపల్‌ చైర్మన్‌ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్‌ డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ రవిబాబు పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ కమిషనర్‌ రామకృష్ణ, డాక్టర్‌ శ్రీనాథ్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాజంనేయరెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే చిలంకూరు గ్రామంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అడిషనల్‌ డీఎంఅండ్‌హెచ్‌ఓ పరిశీలించారు.

కమలాపురంలో..

కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పలి పీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం 2102 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందు ఆల్బెండజోల్‌–400ఎంజీని మింగించినట్లు మెడికల్‌ ఆఫీసర్‌ జావలి ప్రసూన తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలోని 24 అంగన్‌వాడీ కేంద్రాలు, 25 పాఠశాలలకు చెందిన 2102 మంది విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. మొత్తం 2159 మంది విద్యార్థులున్నారని, మరో 57మంది విద్యార్థులకు ఈ టాబ్లెట్లు వేయాల్సి ఉందన్నారు. వారికి శనివారం ఈ టాబె ట్లు తినిపిస్తామన్నారు. వైద్య ఆర్యోగ, ఉపాధ్యాయ, అంగన్వాడీ, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్‌ : పెద్దరంగాపురం పాఠశాల, ఎక్సలెంట్‌ నాగార్జున ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆరోగ్య సిబ్బందితో కలసి స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు 19 సంవత్సరాల వయస్సు బాల బాలికలకు అన్ని పాఠశాలలో, జూనియర్‌ కళాశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో వార్డులలో నివారణ మందులు మింగించారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలు తప్పకుండా నులిపురుగుల నివారణ మందులు వాడాలని జిల్లా ఇమ్యునైజేషన్‌ అధికారి డాక్టర్‌ ఉమామహేశ్వర్‌కుమార్‌ తెలిపారు. నందిమండలం జిల్లా పరిషత్‌ హైస్కూల్‌ విద్యార్థులకు శుక్రవారం ఆయన ఆల్బెండజోల్‌ మాత్రలను పంపిణీ చేసి మాట్లాడారు. నులిపురుగులను నిర్మూలిస్తే పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. వాటి నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మునిరెడ్డి, వైద్యాధికారి వినయ్‌ కుమార్‌రెడ్డి, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : బాలికలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శాంతికళ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బాలికల జూనియర్‌ కాలేజీలో నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతారన్నారు. నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్‌ మాత్రలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ కమిషనర్‌ ఎన్‌.ప్రమోద్‌కుమార్‌, ప్రిన్సిపాల్‌ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.